01 page 26_01 page 26.qxd 25-05-2026 PM 10:27 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
26 మే 2026 మంగళవారం పేజీలు 4

అర్జీలను నాణ్యతతో.. పరిష్కరించాలి

: పీజీఆర్ఎస్ అర్జీల విషయంలో బాధ్యతతో వ్యవహరించాలి

కర్నూలు, మే 25, ప్రభాతవార్త :
అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ, బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, అందుకు గల కారణాలను కూడా పూర్తి వివరాలతో పిటిషనర్లకు తెలియజేయాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఠరీ ఓపెన్" మరియుఠఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ కమిషన్‌కు వచ్చిన అర్జీలపై వెంటనే యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందించాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివప్రసాద్ రెడ్డి, రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో.. చేతివాటం..!

: పనిచేయని కూలీలకు మస్టర్లు
: కమీషన్లు దండుకొంటున్న మేట్లు

గ్రామీణ ప్రాంత కూలీలకు వందరోజులు పని కల్పించడం లక్ష్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పదకంలో పనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయితే పదకంలోని డొల్ల తనాలను కొంత మంది సిబ్బంది తమకు అనుకూలంగా మార్చుకొని అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది చేతివాటంతో ఉపాధి హామీ పదకంలో అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోతుంది.

జూపాడుబంగ్లా, మే 25, ప్రభాతవార్త :
జూపాడుబంగ్లా మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పడజకం కింద 4వేల మంది కూలీలు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారు. వాస్తవానికి ఈ సంఖ్యకు అటు ఇటుగా కూలీలు పనిచేస్తుంటారు. ఉపాధి హామీ సిబ్బంది ముందుగానే పనులను గుర్తించి మంజూరుకు పంపించి అనుమతులు తీసుకు ంటారు. వీటిలో కుంటలు , కాల్వలు,చెక్ డ్యాంలు పూడిక తీత పనులుంటాయి. కూలీలకు కనీస వేతన చట్టం కింద రూ.270లు చెల్లించాల్సి వుంటుంది. 30 మంది కూలీలు ఒక బ ృందంగా ఏర్పడితే వారికొక మేట్ నియమించ బడుతారు. ఈ మేట్ ఆద్వర్యంలోనే కేటాయించిన పనులను కూలీలు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మేట్ చేతుల్లోనే ఉంటుంది. కూలీల బ ృందంలో ఏ ఒక్కరు రాకున్నా వారికి హాజరు మినహాయించి మిగిలిన వారి ఫోటో తీసి కార్యాలయానికి పంపాల్సి వుంటుంది. అయితే మేట్లు చేతివాటం ప్రదర్శిస్తూ పనులకు రాని కూలీలను పనుల వద్దకు రప్పించి వారి ఐరిస్ తీసుకుని పంపుతున్నారు. మళ్లీ రెండవ సారి కూడా వారిని పనుల వద్దకు పిలిపించి గ్రూప్ ఫోటో తీసుకుని పంపడం బహిరంగ రహస్యం. పనులకు రాని వారిని మేట్లు గుర్తించి మీ అకౌంట్లో ఉపాధి సొమ్ము జమ చేయడం జరిగిందని, సగం తనకు ఇవ్వాలని వారినినుండి ఫోన్‌పే చేయించుకోవడం, లేదా నగదు రూపంలో దండుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. అదే విధంగా ఒక కుటుంబంలో ఇద్దరు పనులకు వెళ్లినట్లు రికార్డుల్లో నమోదు అయితే వారిలో ఒకరి వేతనం మేట్ తీసుకుంటున్నట్లు విమర్శలున్నాయి. మండల కేంద్రంలో ఎక్కువగా ఈ తంతు కొనసాగుతుందన్న సమాచారం. ఈవసూళ్ల చేసిన సొమ్ములో అధికారులకు అందుతుందనేది వేయి డాల్లర్ల ప్రశ్న. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి మేట్ల అవినీతికి అడ్డుకట్ట వేసి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇంధన ధరల పెంపుతో..

సామాన్యుడి నడ్డి విరుగుతోంది..!

2లో

: పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి
: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్

బనగానపల్లె, మే 25 ప్రభాతవార్త:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతూ సామాన్య ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నాయని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పది రోజుల...

గూడ్స్ రైలు ఢీకొని..

పెద్దపులి మృతి..!

మహానంది, మే 24, ప్రభాతవార్త
నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతిచెందిన సంఘటన పలువురిని కలచి వేసింది. నంద్యాల జిల్లా మహానంది మండల పరిధిలోని చలమ బసవాపురం గ్రామాల మధ్య ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొని పెద్ద పులి మృతిచెందింది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈసంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. అడవికి రారాజుగా ఉండే పెద్దపులి విగతజీవిగా పడిపుండటాన్ని చూసి స్థానికులు అవేదన వ్యక్తం చేశారు. నల్లమలలో పెద్దపులి మృతిచెందిన సమాచారం అందుకున్న వెంటనే ఇంచార్జి పీల్డ్ డైరెక్టర్ సెల్వం ఐఎఫ్ఎస్ చైతన్యకుమార్‌రెడ్డి నిషా కుమారి, ఎన్ఎస్టిఆర్ వైద్య బృందం ఆఫీసర్ నాగభూషణం రైల్వే సిఐ సురేంద్రలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతిచెందిన పెద్ద పులి వయసు దాదాపు 6 సంవత్సరాలు ఉన్నట్లు వైద్యులు శివానంద్, జుబేర్, అరుణ్ వెస్లిలు తెలిపారు. ప్రస్తుతం గర్భంతో ఉన్నట్లు తెలిపారు. ఫారెస్టు అధికారుల సమక్షంలో పోస్టుమార్టం చేశారు. అనంతరం ఫారెస్టు అధికారులు అక్కడే ఖననం చేశారు. ఈకార్యక్రమంలో చలమ ఎఫ్ఎస్ఓ విజయవర్ధన్, ఎఫ్ఎస్ఓ మద్దిలేటి, రమాదేవి, పాల్గొన్నారు.

బనగానపల్లెలో మంత్రి బీసీ..

సుడిగాలి పర్యటన..!

బనగానపల్లె, మే 25
ప్రభాతవార్త:
రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం బనగానపల్లె ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముందుగా బనగానపల్లె పట్టణంలో అవుకుమెట్ట ప్రాంతంలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాత ఎమ్మార్వో కార్యాలయం ప్రస్తుత ఆర్డీవో కార్యాలయం పునరుద్ధరణ పనులను కూడా మంత్రి పరిశీలించారు. పురాతన భవనాన్ని అత్యంత జాగ్రత్తగా సంరక్షిస్తూ మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. తదుపరి కొండపేటలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయ పనులను పర్యవేక్షించిన మంత్రి, పనులు నాణ్యంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే బనగానపల్లె బైపాస్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ శరవేగంగా పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2026 డిసెంబర్ నాటికి బనగానపల్లె ప్రజలకు బైపాస్ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవ్వలకొండ సమీపంలో నిర్మాణంలో ఉన్న బైపాస్‌పై కొంత దూరం వాహనంలో ప్రయాణించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరిపి న్యాయం చేస్తాం..!

: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 129 ఫిర్యాదులు

కర్నూలు, మే 25,
ప్రభాతవార్త :
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించిన ఎస్పీ, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 129 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఉపేంద్రబాబు, సీఐలు రామయ్యనాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా బక్రీద్ వేడుకలు నిర్వహించాలి : డీఎస్పీ భార్గవి

ఆదోని క్రైమ్, మే 25
ప్రభాతవార్త :
రానున్న బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో, సామరస్యపూర్వకంగా నిర్వహించుకోవాలని కోరుతూ ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు సీఐలు, పోలీసు అధికారులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టి శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో గోవధకు ఆస్కారం కల్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు, వీడియోలు వైరల్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. జిల్లాలో సామరస్య వాతావరణాన్ని కాపాడటంలో ఇరు మతాల పెద్దలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, సోదరభావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని డీఎస్పీ భార్గవి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదోని వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్, టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, త్రీ టౌన్ సీఐ రామలింగ మయ్య, రూరల్ సీఐ నల్లప్ప తదితర పోలీసు అధికారులు, మత పెద్దలు పాల్గొని శాంతియుత వేడుకలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

గుంతలమయంగా.. రహదారి..!

: ప్రజలు వాహనాలు గుంతల్లోనే.. ప్రయాణం

కౌతాళం, మే 25, ప్రభాత వార్త :
కౌతాళం మండల కేంద్రమైన ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర బాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వర్షాల కారణంగా నీటి గుంటలుగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. స్వల్ప వర్షం కురిసినా రోడ్డంతా నీటితో నిండిపోవడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు మధ్యలో భారీగా నీరు నిల్వ ఉండటంతో గుంతలు కనిపించకుండా పోయి ప్రమాదాలకు దారితీసే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, నడుచుకుంటూ పోయే ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాల వరకు నీరు నిలిచి పోవడంతో నడవడమే కష్టంగా మారిందని వారు తెలిపారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంటోందని, ఆర్ అండ్ బి రోడ్డు అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రహదారి పూర్తిగా దెబ్బతినడంతో బాపురం పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు వీరేష్ మాట్లాడుతూ, ఠపొలాలకు వెళ్లే సమయంలో ఎద్దుల బండ్లు, వ్యవసాయ వాహనాలు, కాలినడకన వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే రహదారి చెరువులా మారిపోతోంది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి" అని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించి, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా.. ఉపాధి కల్పన

: కర్నూలు జిల్లాలో రూ.90 వేల కోట్ల పెట్టుబడులతో 39 అవగాహన ఒప్పందాలు

2లో

కర్నూలు, మే 25, ప్రభాతవార్త :
జిల్లాలో ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) పార్కుల ద్వారా ఉపాధి కల్పన, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. సోమవారం విజయవాడలో నిర్వహించిన ఠవన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్-2026" కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా కర్నూలు మండలం బి.తాండ్రపాడు టిడ్కో లేఅవుట్ వద్ద రూ.15 కోట్లతో నిర్మించనున్న జీ ప్లస్-2 ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు కూడా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు రూ.90 వేల కోట్ల పెట్టుబడులతో 39 అవగాహన ఒప్పందాలు కుదిరాయని, వాటి ద్వారా సుమారు 33 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 ఎకరాల మేర ఎంఎస్ఎంఈ పార్కుల కోసం భూమి కేటాయించినట్లు చెప్పారు. గుట్టపాడులో 219 ఎకరాలు, ఆలూరులో 10 ఎకరాలు, ఎమ్మిగనూరులో 24 ఎకరాలు, మంత్రాలయంలో 22 ఎకరాలు కేటాయించామని వివరించారు. అదేవిధంగా ఆదోని మండలం ఎస్.కొండాపురం, మద్దికెర మండలం ఎడవల్లి గ్రామాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు కూడా శంకుస్థాపన జరిగినట్లు తెలిపారు. చిన్న, మధ్యతరహా

క్షేత్రస్థాయిలో పర్యటించి.. సమస్యలను పరిష్కరించండి

- ప్రజాఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వండి
- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, మే 25, ప్రభాతవార్త
నగర ప్రజల నుంచి వివిధ రూపాల్లో అందుతున్న ఆర్జీల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య తీవ్రత పరిష్కార మార్గాలను పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులకు సూచించారు. క్రిందిస్థాయి ఉద్యోగులపై భారం ఉంచేసి సాంకేతికంగా సమస్యను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య ప్రాంతాన్ని సందర్శించి నవ్వుదు సమస్యను పూర్తిగా గ్రహించి పరిష్కారం కనుగొనడం సులభమవుతుందన్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఆర్జీలను నిర్దేశిత గడువులోపు శాశ్వతంగా పరిష్కరించి ప్రజల సంతృప్తిస్థాయి పెంచుదామని కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 14 ఆర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్, ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ఇంచార్జీ సిటి ప్లానర్ వైవి వెంకటరమణ, ఆర్వో స్వర్ణలత, వాజిద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం ఇంజనీరింగ్ ఉద్యోగులపై.. చర్యలకు రంగం సిద్ధం..?

శ్రీశైలం(ప్రాజెక్ట్),మే25,ప్రభాతవార్త
శ్రీశైలదేవస్థానంలో గతంలో జరిగిన టెండర్ ప్రక్రియలో జరిగిన అవకత వకలు, అవినీతి మరియు విధానపరమైన ఉల్లంఘనల ఆరోపణలపై గత మార్చినెల 2026 నాటి విజిలేన్స్ నివేదికను అనుసరించి ఐదుగురు అధికారులపై ఉమ్మడి క్రమశిక్షణా చర్యలను ప్రభుత్వం తీసుకునేందుకు రంగం సిద్ధం చేసు కున్నట్లు విశ్వసనీయ సమాచారం.వీరిలో

ఇద్దరు రిటైర్డు ఈఒలు,ఒక ఏఈ,ఒక డిఈఈ,ఒక ప్రస్తుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కూడా ఉన్నట్లు తెలిసింది.ఈ విచారణలను పర్యవేక్షించడానికి ప్రభుత్వ దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని క్రమశిక్షణా అధికారిగా నియమించినట్లు తెలిసింది.దేవస్థానంలో జరిగిన అవినీతి,అవకతవకలపై అధికారులపై ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తుందో వెచీమాడాల్సి ఉంది.

అర్జీల పరిష్కారములో నాణ్యతకు ప్రాధాన్యతఇవ్వాలి

నంద్యాల, మే 25, ప్రభాతవార్తప్రతినిది : ప్రజా సమస్యల పరిష్కారంలో బాగంగా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను బియాడ్ ఎస్ఎల్ఏకు వెల్లకుండా నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్లఓని పిజిఆర్యస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము ద్వార జిల్లా నలుమూల నుండి వచ్చిన అర్జీదాలనుండిఅర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో జేసి సూరజ్ ధనుంజయ్ డిఆర్వో రామనాయక్ పిజిఆర్యస్ నోడల్ అదికారికి ఉమామహేశ్వరి అర్టిఓలుతదితరులు పాల్గొన్నాఉ. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను చివరి నిమిషం వరకు పెండింగులో ఉంచకుండా ఎప్పట కప్పుడు పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. చివరి సమయంలో అర్జీల పరిష్కారం చేపట్టడము వల్ల నాన్యత తగ్గే అవకావముందని పేర్కొన్నారు. అందువల్ల జిల్లా అదికారులు బాద్యాత యుతముగా వ్యవహరించి సమరందవంతమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని అదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిదిలో అలర్జీలను

పరిష్కరించిన శాఖల అదికారులను కలెక్టరు వివరణకోరారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 61530 అర్జీలు స్వీకరించగా అందులో 4214 అర్జీలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వాటిని కూడా త్వరితగతిన పూర్తి పూర్తి చేయాలని సంబందిత అదికారులకు సూచించారు. ఇంకా పరిశీలించని 128 అర్జీలనువెంటనేఓపన్ చేసి పరిశీలించాలన అదేశించారు. రీఓపన్ అర్జీల విషయాని వస్తే మొత్తం 5310 అర్జీలు రీఓపన్ కాగా అందులో 4113 అర్జీలను పరిస్కరించారని ఇంకా 197 అర్జీలు పెండింగులో ఉన్నాయని తెలిపారు. వాటిని వారం రోజుల్లోగా పరిస్కరించాలని అదికారులను అదేశించారు. ప్రస్తుతము జిల్లాలో రీఓపన్ శాతము 9.26 శాతముగా ఉందని దాన్ని 5శాతానాకి తగ్గించేలా కీసి చేయాలని సూచించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో బాగంగా అర్జీదారులతో సంబందిత శాఖ అదికారులు చరవాని ద్వారా మాట్లాడిసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిఇప్పటికే అదేశించినప్పటికి విద్యుతన శాఖ పంచాయతీరాజ్ పౌరసంబందాల శాఖ, మున్సుపల్ శాఖ రెవెన్యుశాఖ సెర్ప్ ,టిడ్కో దేవాదాయ శాఖ అటవీ శాఖ రిజిస్టేషన్ శాఖ విబిన్న ప్రతి మావంతుల సంక్షేమ శాఖ తదితర శాఖలుఇప్పటికి వరకు నివేదికలు సమర్పించలుఏదిన కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన చర్యలు తీసకుని నివేదికలు అంద చేయాలని అదేశించారు. వన్ మంత్ పోర్ విజటన కార్యక్రమంలో బాగంగా నియోజక వర్గం స్థాయిలో ప్రజా సమస్యలనుసమగ్రంగా పరిస్కరించేందుకు అళ్లగడ్డలో రెండు విడతులగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిరనట్లు కలెక్టరే తెలిపారు. రెవెన్యు క్లినిక్స్ ద్దారా 153 అర్జీలు స్వీకరించామని చెప్పారు. అందులో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రవేషపెట్టిన రెవెన్యుక్లినిక్స్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.

ఇంధన ధరల పెంపుతో.. సామాన్యుడి నడ్డి విరుగుతోంది..!

(మొదటి పేజీ తరువాయి) : వ్యవధిలోనే నాలుగు సార్లు ఇంధన ధరలు పెంచడం ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపడమేనన్నారు. మే 15న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.3 చొప్పున పెంచగా, మే 19న పెట్రోల్‌పై 95 పైసలు, డీజిల్‌పై 97 పైసలు, మే 23న పెట్రోల్‌పై 97 పైసలు, డీజిల్‌పై 99 పైసలు,మే 25న తాజాగా పెట్రోల్‌పై రూ.2.87, డీజిల్‌పై రూ.2.85 పెంచారని వివరించారు. మొత్తంగా పది రోజుల్లోనే పెట్రోల్ ధర లీటరుకు రూ.7.79, డీజిల్ ధర రూ.7.81 పెరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే దేశంలో అత్యధిక ఇంధన ధరలు ఉన్నాయని, పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు రూ.10 వరకు అధికంగా ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం మద్దతు ఇస్తూ ప్రజలపై మరింత భారం మోపుతోందని మండిపడ్డారు. పొరుగు రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంధన ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చమురు కొరత ఉండ దని, ధరలు పెరగవని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ప్రస్తుతం వరుసగా ధరలు పెంచుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ధరలు తగ్గించాలని ఇప్పటికే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోకుండా ధరలను పెంచుకుంటూ పోతోందన్నారు. ప్రజల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఇంధన ధరల పెంపును ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు.

ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా.. ఉపాధి కల్పన

(మొదటి పేజీ తరువాయి) : పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, రహదారులు, విద్యుత్, నీటి వసతి, ఉమ్మడి సదుపాయ కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమగ్రంగా కల్పిస్తోందన్నారు. పారిశ్రామిక పార్కుల్లో 40 అడుగుల నుంచి 100 అడుగుల వరకు రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఉప విద్యుత్ కేంద్రాలు వంటి సదుపాయాలు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. పరిశ్రమల యజమానులు కేవలం యంత్రాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభిస్తే సరిపోతుందన్నారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు అవసరమైన విడిభాగాల తయారీ, డ్రోన్ నగరానికి సంబంధించిన ఉపకరణాల తయారీ వంటి ఆధునిక పరిశ్రమలతో పాటు చీపుర్లు, పిండివంటలు, పచ్చళ్లు, కాగితపు ప్లేట్లు, కాగితపు కప్పుల తయారీ వంటి చిన్న స్థాయి పరిశ్రమలు కూడా స్థాపించుకోవచ్చన్నారు. పరిశ్రమల స్థాపనకు ఆసక్తి ఉన్నవారు ఏపీఐఐసీ.ఇన్ లోని సింగిల్ విండో పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఆధారంగా స్థలాలు లేదా షెడ్లు కేటాయిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చేపడుతున్న పారిశ్రామిక కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. బి.తాండ్రపాడు వద్ద రూ.15 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం జరగడం సంతోషకరమని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సి.బెళగల్ మండలంలో ప్రభుత్వ భూమిలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తే ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్, ఏపీఐఐసీ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు ధీటుగా పల్లెను అబివృద్ది చేసే పార్టి తెలుగు దేశమే..

నంద్యాల, మే 25, ప్రభాతవార్తప్రతినిధి : పరిశ్రమలు అంటే పట్టణాల్లో నెలకొల్పుతారు కాని పట్టణాలకు దీటుగా పల్లెలను కూడి పారి శ్రమల బాటుపట్టించే ఏకైక పార్టి తెలుగు దేశ మేనని రాష్ట్ర న్యాయ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖమంత్రి యన్యండి ఫరూక్ అన్నారు. సోమవారము నంద్యాల నియోజక వర్గంలోని యాలూరు గ్రామంలో నూతనంగా యంయసఖ్యంఈ ఇండస్టీయల్ పార్కులను కలెక్టరురాజకుమారితోకలిసి శంకుపస్థాపన చేశారు. ఈసందర్బముల మంత్రి మాట్లాడుతూ నియోజక వర్గానికి ఒక యంయస్యంఈ పార్కులో బాగంగా నియోజక వర్గంలోని యాలూరలో వీటిని ప్రారంభించాడానికి పూనుకున్నామని చెప్పారు. ఈయంయస్యంఈ పాక్కులు యాలూరులో రూ 16.540కోట్ల అంచానాలతో నిర్మిచ్చనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికాబివృద్దిని గ్రామీణ స్థాయికనఇ తీసుకెళ్లెతున్న ఏకైన పార్టి మాదే అన్నారు. అ సంకల్పముతోను యాలూరులో ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. స్థానిక యువతకు సొంత గ్రామాల పరిసరాల్లోనే ఉపాది అదవకాశాలు మెరుగుపరచడమే కాకుండా ప్రతి కుటుంబము నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడముఏఈ పథకము యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఏసిఐఐసి ద్వర్యంలో మౌలిక వసతుల కల్పన అత్యంత వేగంగా పూర్తి చేసి త్వరలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ప్లాట్లు సిద్దం చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాఓ యంయస్యంయంఈ పార్కుల ఏర్పాటుకు మూసేకరణ ప్రక్రియ వేగవంతముగా జరుగుతోందని యాలూరు పారుఏ్కలకు సంబందించి 9 ఎకరాలు భూమి ఇప్పటికే ఏపిఐఐసి అదీనములో ఉందని తెలిపీరు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా మౌలిక వసతుల కల్పనను సకాంలో పూర్తి చేయాలని అదికారులను అదేశించారు. నంద్యాలజిగ్లల నియోజక వర్గాల వారిగా యంయస్యం ఈ పార్కుల వివరాలు

1 నందికోట్కూరు నియోజక వర్గం : తంగడంచి గ్రామాం (జూపాడుబంగ్లమండలం) 50.00 ఎకరాలు(241ప్లాట్లు). **డోరన్ నియోజ వర్గం :** జగదుర్తి గ్రామంల (డోన్మండలం) 36.09ఎకరాలు (38) ప్లాట్లు. **బనానపల్లె నియోజక వర్గం :** ఇటిక్యాల గ్రామం (కొలిమిగుండ్లమండలం) 59.97 ఎకరాలు(266ప్లాట్లు =23 కేటాయించబడ్డాయి). **అళ్లగడ్డ నియోజక వర్గం :** కష్టాపురము గ్రామం(అల్లగడ్డమండలం) 44.04ఎకరాలు(228 ప్లాట్లు) ఈకార్యక్రమం ద్వారా .జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికినట్లుయిందని అదికారులు హర్షం వ్యక్తంచేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో అర్డిఓ విశ్వనాదు, యాలూరు సొసైటీ చైర్మన్ గంగువెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర యువనాయకులు యన్యండి ఫయాజ్, గోస్పాడు మండల కన్వీనరు తులసిశ్వరరెడ్డి వంటివెలగల బాస్కరరెడ్డి ఓబులరెడ్డి వుశేన్ బాలీశ్వరరెడ్డి మనో.జ్ ఏపిఐఐసి ఉన్నతాదికారులు స్థానిక ప్రజాప్రతినదులు వివిద శాఖల ప్రభుత్వం అదికారులు మరియు పెద్ద సంఖ్యంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

250 విద్యార్థులు తాలిం ఏ హునర్‌కు ఎంపిక

నంద్యాట టౌన్, మే 25, ప్రభాతవార్త : అంద్రప్రదేశ్ వక్స్ బోర్డు అద్వర్యంలో నిర్వహించిన తాలిం ఏ హునర్‌టాలెంటు టెస్టు పలితాలను మంత్రి ఫరూక్ విడుదల చేశారు. ఈ పలితాల్లో 250మంది విద్యార్థులను తాలిం ఏహునర్ ఎంపిక చేవారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7302 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6605 మంది పరీక్షకు హాజరైనారు వీరిలో ప్రతిభ కనబరచిన 250మంఇ విద్యార్థులనుమాత్రమే ఎంపికైనారు. తుదపరి విద్యార్తులను ఎంపిక చేయగా ర్యాంకులు సాదించిన 50బమందిని రిజర్వు జాబితాలో ఉంచారు. ఎంపికైన విద్యార్థుల సట్టిపికెట్లు వెరిఫికషనన సమయంలో ఖాలీలు ఏర్పడిన పక్షంలో రిజర్వు జాబితాలో ఉన్న వారికి ప్రడాన్యత ఇవ్వ న్నుట్లు నిర్వహకులు తెలిపారు. ప్రతిభ కనబరచిన పలువురు విద్యార్థులను వకన్స బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సత్కరించారు. పలితాలు విడుదల అనంతరము మంత్రిఇ ఫరూక్‌మాట్లాడుతూ 250 మంది విద్యార్థులకు ఉచిత కార్పరేషన్ విద్య అందించేందుకు వక్స బోర్డు ముందకు రావడము అబినందనీయమని పేర్కొన్నారు. పేద విద్యార్తుల భవిషత్తును దృష్టిలో పెట్టుకుని వక్స్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సభ్యులు తీసుకున్న నిర్ణయం గొప్పదని కొనియాడారు. వక్స్‌బోర్డుకు ఉన్న అస్తులను సమర్దవంతముగా వినియోగించి పేద ప్రజలకు ఉపయోపడే విదముగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల విద్యకు మరింత ప్రోత్సాహము అందించాల్సిన అవసరము ఎంతైన ఉందన్నారు. ప్రభుత్వం తరుపున పూర్తి సహాకరము అందిస్తామని మంత్రి వెల్లడించారు.

పొట్లపాడు బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని వినతి

పత్తికొండ, మే 25, ప్రభాతవార్త : ఆర్డిఓకు వినితపత్ర అందించిన కర్నూలు జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు క్రాంతి నాయుడు సోమవారం గ్రీవెన్స్‌ల వినతి పత్రం అందజేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామం దగ్గర 200 మీటర్లు బ్రిడ్జి నిర్మాణం చేపడితే మంత్రాలయము ఎమ్మిగనూరు కు పత్తికొండ దేవనకొండ ప్రజలకు రైతులకు సులభంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు రైతులు తమ పండించిన పంటలు ధాన్యాలను మార్కెట్కు సులభంగా తరలించుకోవచ్చు అన్నారు ఆ ప్రాంతం నుండి రాయచూరు కూడా దగ్గరవుతుందన్నారు ఆ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే పత్తికొండ రెవెన్యూ డివిజన్ కు కనెక్టివిటీ చేసుకోవచ్చన్నారు ఆ ప్రాంత ప్రజలు కూడా అభివృద్ధి జరుగుతుందన్నారు తక్షణమే ఉన్నంత అధికారులు రాజకీయ నాయకులు ఎలక్షన్లలో ఏర్పాటు చేస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు తక్షణమే ఏర్పాటు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

అరసం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా కొత్తపల్లి సత్యనారాయణ

పత్తికొండ, మే 25, ప్రభాతవార్త : మే 23,24 తేదీలలో తిరుపతిలో జరిగిన 83 వసంతాల అభ్యుదయ రచయితల సంఘం (అరసం) 20వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, వల్లూరు శివప్రసాద్ ల సారథ్యంలోని రాష్ట్ర కార్యవర్గంలోకి కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శిగా, కలం ప్రహ్లాద్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చోటు దక్కింది. ఈ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ కార్యవర్గంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా కర్నూలు జిల్లా అరసం అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిద్దరి ఎంపిక పట్ల అరసం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కేసీ మల్లికార్జున, రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ బాబు, దాసరి వెంకటరమణ , రామళ్లకోట మానస జిల్లా సహకార్యదర్శులు పుల్లా రామాంజనేయులు, సయ్యద్ జహీర్ అహ్మద్ , ఎం సోమభూపాల్ , వై వెంకట్ రాముడు లు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు. వీరు సాటి అభ్యుదయవాదులతో కలిసి పనిచేస్తూ, సమైక్యపరుస్తూ ప్రజాసాహిత్య వికాసానికి మరియు అభ్యుదయ రచయితల సంఘం విస్తృతికి కృషి చేస్తారని ఆకాంక్షిస్తూ, ఈ సందర్భంగా కొత్తపల్లి సత్యనారాయణను, కలం ప్రహ్లాదను వారు అభినందించారు.

27, 28న మహానాడు కార్యక్రమం



అవుకు రూరల్, మే 25, ప్రభాతవార్తః అవుకు పట్టణంలో మదర్ మోడల్ స్కూల్ ప్రాంగణం నందు 27, 28 తేదిల్లో మహానాడు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జీ ఆరుణ్‌కుమార్ నాయక్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు మహానాడు కార్యక్రమానికి హాజరయి కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్, దంతెల రమణ, జగన్, అమర్, చెన్నంపల్లి మధు, లక్ష్మీనారాయణ, వేములపాడు గుర్రప్ప, మహేంద్ర, నాయకులు పాల్గొనడం జరిగింది.

క్రమశిక్షణ లేని సేవలతో ప్రయోజనం శూన్యం

– ఉద్యోగ విధుల్లో బాధ్యతారాహిత్యం పనికిరాదు – నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, మే 25, ప్రభాతవార్తః ప్రభుత్వం ఉదో్యగం పొందాక క్రమశిక్షణ లేకుండా అందించే సేవలతో ప్రయోజనం ఉండదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం చెక్‌పోస్టు, రాజ్‌విహార్, పెద్దపాడు ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. స్థానిక వై జంక్షన్ వద్ద చెత్తతో నిండిన డస్ట్‌బిన్‌లను పుష్‌కార్డులు ఉండడంతో ఆరాతీశారు. కాంపాక్టర్ డ్రైవర్ విధుల్లో క్రమశిక్షణ లేదని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ దృష్టికి సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తీసుకువచ్చారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన కమిషనర్ వెంటనే డ్రైవర్‌ను బదిలీ చేయాలని అదేశించారు. అనంతరం ఇటీవల మంత్రి టీజీ భరత్ సమావేశంలో ఇచ్చిన అదేశాల మేరకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు ఆశోక్‌నగర్ పంప్‌హౌస్, పున్నమి హోటల్ వెనుక ఉన్న మున్సిపల్ స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఎస్ఈ రమణమూర్తి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు షాలిబాష తదితరులు పాల్గొన్నారు.

యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో పల్లకిసేవ

బనగానపల్లె, మే 25, ప్రభాతవార్త: మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా స్వామి–అమ్మవార్ల పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేకపూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, స్వామి –అమ్మవార్ల ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించిన పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక పరవశానికి గురిచేసింది. పల్లకి సేవ సందర్భంగా భక్తులహర హర మహాదేవ" నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి పాండురంగారెడ్డి ఆలయ చైర్మన్ బండి మోకేశ్వర రెడ్డి పాతపాడు మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

కౌతాళం, మే 25, ప్రభాతవార్త: కౌతాళం మండల కేంద్రమైన పోలీస్ స్టేషన్ ఆవరణంలో సమావేశం నిర్వహించడం జరిగింది. 28 తేదీన బక్రీద్ పండుగను మత సామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలని కౌతాళం సీఐ యుగంధర్ సూచించారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ముస్లిం, హిందూ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు చట్టాన్ని ఎవరు చేతిలో తీసుకోకూడదని తెలియజేశారు ఏమన్నా ఉంటే పెద్దలు దృష్టికి అధికారులు దృష్టికి తీసుకురావాలని అందరికీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ పెద్దలు, హిందూ పెద్దలు మారుతి మోహన్, వెంకటపతి రాజు, వెంకటపతి రాజు రామన్న గౌడ్, పాల్ దినకర్, బుజ్జిస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జీజీహెచ్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు సీఐటీయూ పిలుపు

కర్నూలు హాస్పిటల్, మే 25, ప్రభాతవార్త : కర్నూలు జీజీహెచ్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని, అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను చట్టవిరుద్ధంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. జీతాలు అడిగిన కార్మికులను పోలీసులతో బెదిరించడం దుర్మార్గమని విమర్శించారు. కార్మిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే జూన్ 9న జరిగే సమ్మెను విజయవంతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విజయరామాంజనేయులు, సుజాత, నగేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యము మానసిక ప్రశాంతత శిక్షణా తరగతులు

: పత్తికొండ సిఐ జయన్న..

పత్తికొండ, మే 25, ప్రభాతవార్త : పట్టణంలోని రమ్య రిసార్ట్స్‌లో గత మూడు రోజులుగా ఆరోగ్య ధ్యానం కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పత్తికొండ టౌన్ పోలీస్ స్టేషన్, జొన్నగిరి పోలీస్ స్టేషన్, మద్దికేర పోలీస్ స్టేషన్, తుగ్గలి పోలీస్ స్టేషన్ మరియు దేవనకొండ పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రామచంద్ర మిషన్ శివాలయం వీధికి చెందిన వాలంటీర్ పద్మనాభం వారి బృందం సమర్థవంతంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ మెడిటేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయినది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వాలంటీర్స్ బృందానికి పాల్గొన్న అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది.

వర్కుఇన్‌స్పెక్టర్ నాగేశ్వరునికి సతీవియోగం



పాములపాడు, మే 25, ప్రభాతవార్తః కెసి కెనాల్ వర్కు ఇన్‌స్పెక్టర్ జి నాగేశ్వరుడు భార్య వెంకటలక్ష్మమ్మ (48) గుండెపోటుతో మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు వెంకటలక్ష్మమ్మ యధావిధిగా సోమవారం ఉదయం లేచి పనులు చేసుకుంటుండగా ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉందని భర్త నాగేశ్వరునితో చెప ్పగా హుటాహుటిగా కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా చికిత్స చేస్తుండగానే గుండెపోటుతో మృతి చెందారు. ఈమె మృతితో కుటుంబంలో విషాదం అలుముకుంది. వెంకటలక్ష్మమ్మకు భర్త, ఇద్దరు కుతుళ్లు, కుమారుడు ఉన్నారు. ఆమె మృతికి ఇరిగేషన్ అధికారులు, లస్కర్‌లు, నాయకులు నివాళ్లు అర్పించి నాగేశ్వరుని కుటుంబానికి సంతాపం తెలిపారు.

గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయనందుకే శాంతి కమిటీ సమావేశం బహిష్కరణ



కర్నూలు విద్య, మే 25, ప్రభాతవార్తః గో హత్య నిషేధ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయని కారణంగానే విశ్వహిందూ పరిషత్‌తో సహా అన్ని హిందూ ధార్మిక సంస్థలు శాంతి కమిటీని బహిస్కరించాయని వినాయక ఘాట్‌లో జరిగిన మీడియా మిత్రుల సమావేశంలో పేర్కొన్నారు. భారతదేశంలో అధిక సంఖ్యాకులు అనే పిలువబడే హిందువులు సకల దేవత నిలయంగా తల్లిగా కొలుచుకునే గోమాతను హిందువు ఆరాధ్యదైవంగా భావిస్తున్నారని అన్న కనీస ధర్మం పాటించక విధర్మయులు గోమాతల హత్యలను విచ్చలవిడిగా చేస్తు దేశవ్యాప్తంగా కోట్లాది గోమాతలను పంపి ఆహారంగా తినడం సమంజసమా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇంకా మాట్లాడుతూ ఈ వ్యవహారం హిందూ సమాజ అశక్తతను సూచించే విధంగా ఉందని వాపోయారు. జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ 1970వ సంవత ్సరంలో చేసిన గోహత్య నిషేధ చట్టం గత 56 సంవత ్సరాలుగా ఉల్లఘించబడుతూనే ఉండడం అత్యంత శోచనీయం. కర్నూలు నగరంలోనే సుమారు 50 వేల గోవులు బక్రీద్ రోజు హత్యచేయబడడం భరించరాని హిందూ సమాజం గత 50 సంవత ్సరాలుగా అనుభవిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సహసేవా కన్వీనర్ గురుమూర్తి, జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, సహకార్యదర్శులు కరణం సుధకర్, సంగు రామ్ బాబు, బజరంగ్‌దళ్ జిల్లా గో రక్ష ప్రముఖ్ జెపి సింగ్ మందిరం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు జడ్పీహెచ్ఎస్‌లో అక్రమ వసూళ్లు..?

ఎమ్మిగనూరు టౌన్, మే 25, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంఎస్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పదో తరగతి విద్యార్థుల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుకు మించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఆర్‌పీఎస్ఎఫ్, పీఆర్ఎస్‌వైఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మిగనూరు తహసీల్దార్ శ్రీనివాసులు గారికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. పీఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర నాయకుడు రఘునాథ్, ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది ఆధ్వర్యంలో నాయకులు మాట్లాడుతూ, టీసీ పేరుతో పేద విద్యార్థుల నుంచి రూ.300 నుండి రూ.400 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులపై ఆర్థిక భారం మోపడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచిత విద్య అందించేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సమయంలో, కొందరు అధికారులు స్వలాభాల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. హెచ్ఎం గత కొంత కాలంగా విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థులకు తిరిగి చెల్లించడంతో పాటు సంబంధిత హెచ్ఎంపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబా, విష్ణు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

పాములపాడు, మే 25, ప్రభాతవార్తః నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి దుకాణాదారులు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పాములపాడు ఎస్ఐ తిరుపాలుకోరారు. సోమవారం మండల కేంద్రంలోని దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి సీసీ కెమెరాల ప్రాధాన్యతపై సూచనలు చేశారు. సీసీ కెమెరాలు అమర్చు కున్నట్లయితే దొంగతనాలు, తదితర వాటిని తక్షణమే చేధించవచ్చని వారికి తెలిపారు. షాపుల యజమానులు తమ షాపుల్లో విలువైన వస్తువులు ఉండడం ద్వారా సీసీ కెమెరాలు అమర్చు కున్నట్లయితే భద్రతగా ఉంటుందని తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

వెల్దుర్తి, మే 25, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలం లో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెల్దుర్తి సర్కిల్ సీఐ పి.యుగంధర్ అన్నారు. స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ఆధ్వర్యంలో ఎస్సై నరేష్ అధ్యక్షతన ముస్లిం సోదరులతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సాంప్రదాయాల ప్రకారం పండుగ వేడుకలు జరుపుకోవాలన్నారు. పండుగలకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం చట్టరీత్యా నేరమని ఒకరి గురించి మరొకరు పోస్టు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే పనులు చేయరాదని సూచించారు. పరమత సహనం పాటించాలని సిఐ కోరారు. వెల్దుర్తి పట్టణంలోని అన్ని మసీదుల గురువులు, పెద్దలు, ముస్లిం సోదరులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన 16వ వార్షికోత్సవం

అవుకు రూరల్, మే 25, ప్రభాతవార్తః పేరుసోముల విష్ణుకంటి క్షేత్రంలో స్వామివారి 16వ కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. సంజామల మండలం పేరుసోముల గ్రామంలో వెలసిన శ్రీవిష్ణుకంటి క్షేత్రం నందు శ్రీరాంమోహన్‌స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగవద్గీత ప్రవచన కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు గీత మనిషిలో ధైర్యాన్ని కర్తవ్యనిష్టను, ఆత్మవిశ్వాసాన్ని, సమత్వబుద్ధిని, నియమశీలతను, సేవాభావాన్ని పెంపొందిస్తుందన్నారు. భగవద్గీత కేవలం పూజగ్రంథం కాదని, అది మానవ నిర్మాణశాస్త్రం, జీవన మార్గదర్శి, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అంతకు మించిన గ్రంథం మరొకటి లేదన్నారు. కార్యక్రమానికి ముందు పూజ్య శ్రీశ్రీ కంబగిరి స్వామిజీ ఆశీః ప్రసంగం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపాలి

రుద్రవరం, మే 25, ప్రభాతవార్తః రుద్రవరం మండల పరిధిలోని వ్యవసాయం చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపాలని జిల్లా వ్యవసాయ అధికారులు అన్నారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో మండలంలోని కోటకొండ గ్రామంలో శాస్త్రవేత్తల బృందం రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని డాక్టర్ సహదేవరెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్టు ఆర్ఎఆర్ఎస్ మార్టెరు తెలిపారు. అలాగే ప్రిన్సిపల్ సైంటిస్టు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఈసీజన్‌లో వర్షాలు తక్కువగా ఉండడంతో వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ కాలపరిమితి బెట్టను తట్టుకోగల పంటలైన అపరాలు, పప్పు దినుసులు, పంటలను సాగుచేసుకోవాలని ఆయన సూచించారు. తేజేశ్వర్‌రావు శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఏర్పడి వ్యవసాయం చేయడం వల్ల మార్కెట్ ధరలను సొంతంగా నిర్ణయించుకొని మంచి లాభాలు పొందవచ్చన్నారు. ప్రిన్సిపల్ సైంటిస్టు మంజునాథ్ ఆర్ఎఆర్ఎస్ నంద్యాల శాస్త్రవేత్త మాట్లాడుతూ వివిధ రకాల పంటల్లో వచ్చే చీడపీడల యాజమాన్యం వాటిపై నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. శాస్త్రవేత్తల బృందం సమన్వయకర్త డా.ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంబమైన వెంటనే మేలైన విత్తన రకాలను ఎంచుకోవడం ముఖ్యమని విత్తనం మంచిదైతే పంట దిగుబడులు బాగుంటాయని రైతులకు తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య మాట్లాడుతూ గతంలో వ్యవసాయం ఇప్పుడు జరుగుతన్న వ్యవసాయం గురించి వాటి తారతమ్యాలు, పంట మార్పిడి వంటి వాటిపై రైతులకు సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యం, రైతులు వ్యవసాయం మీదనే అదారపడకుండా పశుపోషణ, కోళ్ళపెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందాలని రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు, అగ్రికల ్చర్ అసిస్టెంట్ ఉమాదేవి, గ్రామపెద్దలు జంగటి రాజు, వెంకటపతి, గ్రామరైతులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ నిధి హామీ అమలు ఎప్పుడూ..?

తుగ్గలి, మే 25, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన సంక్షేమ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని తుగ్గలి ఎంపిపి రాచపాటి రామాంజనమ్మ ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతు సూపర్‌సిక్స్ పథకాలలో అత్యంత ప్రాధాన్యంగా ప్రకటించిన ఆడబిడ్డ నిధి పథకం ఇప్పటి వరకు అమలుకాకపోవడం మహిళలో తీవ్ర నిరాశకు కారణమైందన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500లు చొప్పున ఒక సంవత్సరానికి రూ.18 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం గ్రామగ్రామాన ప్రచారం చేశారని ఆమె గుర్తు చేశారు. హామీపై విశ్వాసం ఉంచిన మహిళలు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలుపై ప్రభుత్వం మౌనం పాటించడం భాధాకరమని విమర్శంచారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆమె పేర్కోన్నారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు మహిళలపై అదనపు భారం మోపుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన రూ.18 వేలు మహిళల కుటుంబాలకు కొంత ఆర్థిక స్వాలంభన కోసం ప్రభుత్వం చెప్పిన పథకం అమలు కాక పోవడం మహిళలు అసంతృప్తిని పెంచుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించక పోవడం ప్రజలను మోసం చేసినట్టేనని ఆమె విమర్శించారు. మాట ఇచ్చి నిలబెట్టుకోకపోతే ప్రజలు భవిషత్తులో తగిన బుద్ది చెబుతారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి అమ్మఒడి, ఆసరా, చేయూత, కాపు నేస్తం, వైయస్సార్ చేయూత వంటి పథకాల వల్ల మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో మహిళలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా తప్పించుకోవడం సమంజసం కాదన్నారు. వెంటనే ఆడబిడ్డ నిధి పథకంపై స్పష్టమైన ప్రకటన చేసి అర్హులైన మహిళలందరికి రూ. 18వేలు ఆర్థిక సాయం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

తుగ్గలి,మే 25,ప్రభాతవార్త: ముస్లీంల పవిత్ర పండుగ బక్రీద్ ను జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిదిలోని గ్రామాలలో ఎటువంటి గొడవలు భేధాభిప్రాయాలు లేకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం స్తానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో హిందూ. ముస్లీం మత పెద్దలతో రపత్యేక శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతు పండుగలను అందరూ కలిసికట్టుగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో మత సామరస్యాన్ని కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగ సంధర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ పోలీసులకు సహాకరించాలన్నారు. ఆయా గ్రామాల పెద్దలు, వెంకటస్వామి, శీనప్పగౌడ్, రామునాయక్, తులసీనాయక్ పోలీసులు పాల్గొన్నారు.

ఫేస్ యాప్ రద్దు చేయకపోతే ఆంధోళన చేస్తాం

మిడుతూరు, మే 25, ప్రభాతవార్త: ఫేస్ యాప్ రద్దు చేయకపోతే ఆంధోళనలు ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో చెరువులో పని చేస్తున్న ఉపాధీ కూలీల దగ్గరకు ఎం.నాగేశ్వరరావు, పక్కీర్‌సాహెబ్, ఓబులేష్, టి.గోపాలకృష్ణ తో కలిసి పనులు పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతు రెండు పూటలా ఫేస్ యాప్ పెట్టడం మూలంగా ఉపాధజ కూలీలకు మస్టర్ పడక పనులు కల్పించడంలేదని వారు ఆరోపించారు. అనేక ప్రాంతాల్లో సర్వర్లు పని చేయడంలేదన్నారు. పనులు జరిగే ప్రాంతంలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వేతనం రూ.600లకు పెంచాలని, ఉపాధి కూలీలకు ప్రతి వారం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు లైసెన్స్ డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి

వెలుగోడు, మే 25, ప్రభాతవార్త: రైతులు విత్తనాలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నుండి లైసెన్స్ పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి స్వాతి తెలిపారు. అలాగే కొనుగోలు చేసిన విత్తనాలకు డీలర్ల నుండి బిల్లు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. విత్తనాల ప్యాకెట్ సీలును పరిశీలించి వాటిని మాత్రమే కొనుగోలు చేయాలని, గడువు తేదీ ఉన్న వాటినే కొనాలన్నారు. రైతులు అనధికారికంగా విత్తనాలు అమ్మే వారితో కొనరాదని ఆమె సూచించారు.

జొన్న రైతుల పట్ల ప్రభుత్వం పునరాలోచించాలి

నంద్యాల హాస్పటల్, మే 25, ప్రభాతవార్త: జొన్న రైతుల పట్ల ప్రభుత్వం పునరాలోచన చేసి జిల్లాలో అదనంగా జొన్నలు కొనుగోలు చేయాలని, సబ్సిడి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, గోరుకల్లు, అలగనూరు రిసజర్వాయర్లకు మరమ్మత్తులు యుద్దప్రాతిపదికన చేప ట్టాలని కోరుతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతు జిల్లాలో రైతాంగం పండించిన జొన్నపంటలో 25శాతం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలేదని, దీంతో మిగిలిన రైతాంగ ం తీవ్ర ఆంధోళన చేందుతున్నారని కావున ప్రభుత్వం జొన్నలు కొనడానికి అనుమతి ఇవ్వాలని, ఎరువులు, విత్తనాలు సబ్సిడితో అంధించాలని వారు కోరారు. ఉపాధి కూలీలు కొత్త పేస్‌యాప్ వలన కూలీలు తీ వ్రిబ్బందులు పడుతున్నారని కావున దానిని రద్దు చేసి పత విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతే సంఘాల జిల్లా కార్యదర్శిలు టి.రామచంద్రుడు, సోమన్న, జిల్లా ఉపాధ్యాక్షులు కె.బాస్కర్, ఏ.సుబ్బారెడ్డి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఐ ప్రజా చైతన్య యాత్ర

నందికొట్కూరు, మే 25, ప్రభాతవార్త: పట్టణంలోని పలుకాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలపై సిపిఐ ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. సోమవారం మారుతినగర్, హాజీనగర్, డిగ్రీ కాలేజీ సమీపంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురాంమూర్తి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో ప్రజలు వర్షం వచ్చిందంటే ఎగువ ప్రాంతం నుండి హాజీనగర్, మారుతీనగర్ ప్రాంతం అంతా జలమయం అవుతున్నాయి. దీంతో ఇళ్ళలో నీరు చేరుకొని తీవ్రంగా నష్టపోతున్నామని, అలాగే దోమలు విపరీతంగా పెరిగి ఆనారోగ్యాలకు గురి అవుతున్నామని వివరించారు. పై నుండి వచ్చే వర్షం నీరు వెళ్ళేందుకు డ్రైనేజీలు ప్రతి చోట ఏర్పాటు చేయాలని కోరారు. వీధి దీపాలు, త్రాగు నీరు సమస్యలను వెంటనే పరిష్కారించాలని వారు కోరారు. ఏఐటియుసీ నాయకులు రమణయ్య, రాజేష్ యాదవ్, ముర్తుజావలి, అబ్దుల్ రెహామాన్, రషీద్‌మియా పాల్గొన్నారు.

కోళ్ళబావాపురం వద్ద అంతర్ జిల్లా చెక్‌పోస్ట్

నందికొట్కూరు, మే 25, ప్రభాతవార్త: ఈ నెల 28న బక్రీద్ పండుగను పురస్కారించుకొని జిల్లా ఎస్పీ సునీల్ షారాణ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, రూరల్ సి.ఐ. సూచనలతో బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని కోళ్ళబావాపురం గ్రామం వద్ద అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై మణికంఠ తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు పండుగ సీజన్‌లో కొందరు వ్యక్తులు చట్టవ్యతిరేకంగా గోవులను తరలించే అవకాశం ఉన్నందున ఈ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కోన్నారు. గో రవాణా చట్టరిత్యా నేరం, బక్రీద సంధర్భంగా ఎవరైన గోవులను తరలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, నిభంధనలు ఉల్లంఘించి గోవులను అక్రమ రవాణా చేసే వారికి చట్టరిత్యా శిక్షలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. చెక్‌పోస్ట్ ద్వారా ప్రతి వాహానాన్ని క్షణ్ణంగా తనిఖీలు చేస్తామని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరు సహాకరించాలని ఎస్సై తెలిపారు.

అభివృద్దే లక్ష్యం..ప్రజాసేవే ధ్యేయం..



తుగ్గలి, మే 25, ప్రభాతవార్త: అభివృద్దే లక్ష్యం ప్రజాసేవే ధ్యేయం అనే సి.యం.చంద్రబాబు సందేశాన్ని ప్రతి కార్యకర్త గుండెల్లోకి తీసుకెళ్ళేందుకు గ్రామ గ్రామాన ప్రభుత్వం అంధిస్తున్న సంక్షేమ పథకాలను చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 27,28 తేదీలలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు పసుపు పండుగ కార్యక్రమంలో భాంగా రాంపల్లిలోని బోరబండ పుణ్యక్షేత్రంలోని కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్‌రాముడుచౌదరి, టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ మసాల శ్రీను తెలిపారు. వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో సరికొత్త ప్రగతి శకం నడుస్తోందన్నారు. కేవలం మాటులు చెప్పడం కాకుండా గ్రామీణ రోడ్ల నిర్మాణం, తాగునీటి కష్టాల నివారణ, 24 గంటలు విద్యుత్ సరఫరాతో పల్లెలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తునహాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, రాంనాథ్, తేజస్‌నాయుడు, పాల్గొన్నారు.

భక్తి శ్రద్దలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

గూడూరు, మే 25, ప్రభాతవార్త : ఈ నెల 28వ తేదిన జరిగే భక్రీద్ పండుగను కలమతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోడుమూరు సి.ఐ తబ్రేజ్ స్థానిక ముస్లీం సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం గూడూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఇక్కడి ముస్లీం సోదరులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను స్నేహ బావంతో జరుపుకోవాలని సూచించారు. పండుగను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు గ్రామంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వెళ్లడించారు. పండుగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరిగినా ఉపక్షేంచేది లేదని హెచ్చరించారు. హిందూ ముస్లీంలు అంతా సోదర బావంతో మెలుగుతూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్.ఐ రాజా కుళ్లాయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోండి

– సీఐ దస్తగిరిబాబు

మంత్రాలయం, మే 25, ప్రభాతవార్త; బక్రీద్ పండగను ముస్లీం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వగరూరు గ్రామంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. మండలంలోని ముస్లీం, హిందువులందరూ సోదరభావంతో మెలగా లన్నారు. బక్రీద్ పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో వగరూరు గ్రామ హిందూ, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల రేటును తగ్గించాలి

– డీపీఎంఓ శైలేష్, డీపీఓ విజయరాజు

మంత్రాలయం, మే 25, ప్రభాతవార్త; ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాతాశిశు మరణాల రేటును తగ్గించాలని డీపీఎంఓ శైలేష్, డీపీఓ విజయరాజు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కల్లుదేవకుంట ఆరోగ్య కేంద్రాన్ని వారు సందర్శించారు. ఇందులో ప్రధానంగా మాతా శిశు సంరక్షణ గురించి సమీక్షించారు. బాల్య వివాహాలను, టీనేజ్ గర్భధారణలను గుర్తించి నివారించాలన్నారు. అలాగే హై రిస్క్ గర్భిణీలను త్వరగా గుర్తించి వారికి సరైన వైద్యసేవలను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ బి.సురేష్, డాక్టర్ ఎం.భావన, పీహెచ్‌ఎన్ సి.లక్ష్మి, సూపర్‌వైజర్‌లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

ఆదోనిలీగల్, మే 25, ప్రభాతవార్త; క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, పూర్తిగా పారదోలుదామని ఆదోని సబ్ జైలు సూపరింటెండెంట్ నజీర్ పిలుపునిచ్చారు. సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 ప్రత్యేక టీబీశిబిరం సబ్‌జైలులో లెప్రా సొసైటి ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 47 మంది ఖైదీలకు హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. వారి నుంచి కఫాన్ని సేకరించారు. వారందరూ నాన్ రియాక్టివ్‌గా నిర్ధారించబడ్డారన్నారు. క్షయవ్యాధి మందులతో తగ్గుతుందని, ఎవరూ భయపడాల్సి న పని లేదన్నారు. క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది భాస్కర్,సుబ్బమ్మభాయి,స్వరూప్‌రాజ్,శైలజ,యాసీన్,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి

ఆదోనిలీగల్, మే 25, ప్రభాతవార్త; క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని ఆదోని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఆదోని క్రికెట్ సంఘం పర్యవేక్షణలో 25 నుంచి 27వ తేదీ వరకు ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో అన్ని వయస్సుల మహిళల ప్రాక్టీస్ మ్యాచ్‌లు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రారంభోత్సవానికి ఆదోని క్రెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ విట్టా రమేష్, కార్యదర్శి వెంకటేష్, సభ్యులు వెంకటేష్‌బాబు, జొనాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పాల్గొని ఆటగాళ్లందరికీ విజయవంతమైన టోర్నమెంట్, ఉజ్వల క్రికెట్ భవిష్యత్ కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొని రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు.

నిషేధిత మందులను వాడితే చర్యలు తప్పవు

మద్దికెర, మే 25, ప్రభాతవార్త; జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్ఎల్ కలుపు మందు విక్రయాలపై 60 రోజుల నిషేధం అమల్లోకి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రవి సోమవారం తెలిపారు. మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో అమ్మకాలను నిలుపుదల ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా నిషేధాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆవును జాతీయ జంతువుగా పరిగనిస్తాం..

నంద్యాల, మే 25, ప్రభాతవార్తప్రతినిధి : సోమవారము పట్టణంలోని సాయిబాబా నగరు నందు కుబ్రా మశీదు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం మరియు నంద్యాల జిమిమేతే ఉలేమా హింద అద్యక్షులు అంజాద్ బాషా సిదికా అద్వర్యంలో ముఖ్యమమైన సమావేశము నిర్వహించారు. రాబోవు పవిత్ర బక్రీద్ పండుగను పురష్కరించుకుని ముస్లీం సోదరులు అనుసరించాల్సి న విదానాలపై ఈ సమావేశము పలు కీలక తీర్మానాలు చేశారు. ఈసందర్బముగా నంద్యాల జిల్లా సంఘం ప్రతినిదులు మరియు మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కూడిన సమయపాలన పాటించాలని కోరారు. నమాజ్ అనంతరము జరిగే పవిత్ర కుర్బానీ (త్యాగం) ప్రక్రియకేవలము పొట్టేళ్లను మాత్రమే కుర్బానీగా సమర్పించాలని స్పష్టం చేశారు ఒక వేల ఆవును జాతీయ జంతవుగా ప్రకటిస్తే తాము అంతా మద్దత్తుఇస్తామని వారు చెప్పారు.ఆవును జాతీయ జంతువుగా పరిగనిస్తామని నంద్యాల ఇమ్మాముల్ సంఘం తీర్మాణించారు.

నాల్గవ రోజు కూడ జొన్న రైతుల ఆకలిని తీర్చిన వైసిపి

నంద్యాల మున్సుపాల్టి, మే 25, ప్రభాతవార్త : జొన్నలు అమ్ముకోవడానికి అకలి కేకలతో అల్లాడుతున్న రైతుకలు వైసిపి యుజన విభాగము నాల్గ వ రోజుల కూడా వారి అకలిని తీర్చింది. నంద్యాల నాల్గు రోజులుగా జొన్న రైతులు దాన్యము విక్రయించడానిక వచ్చి క్యూలైను నిలిచి ఉన్న అదిరులు పట్టించుకోక పోవడముతో వైసిపి యువజన విభాగానిక చెందిన యువ నాయకులు రైతులకు జొనాలు ఏర్పాటు చేస్తు వీరి అకలి కేకలల్లో పాలు పంచుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి దాన్యమను కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

పగిడ్యాల, మే 25, ప్రభాతవార్త : గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని విద్యార్థులు రోజు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. రోజు గ్రంథాలయానికి రావడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్, క్రికెట్, ఆటలు అడుకున్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ లస్సీఫ్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంటిమేరీ, శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణపై ఐటిడిపలో సమావేశం

శ్రీశైలంప్రాజెక్టు, మే 25, ప్రభాతవార్త : సమీకృత గిరిజానాబివృద్ధి సంస్థ ఐటిడిప చెంచు శ్రీశైలం ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఐటిడిప కార్యలయంలో సోమవారంనాడు దోమల నివాణపై సమావేశం నిర్వహోంచడం జరిగింది. ఈ సమావేశం డిప్యూటి డిఎం ఆండ్ డిహెచ్ఓ డాక్టర్ రవి మరియు నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావులు పాల్గోన్నారు. ఈ సమావేశంలో పిఓ దోమల నివారణపై మలేరియా సిబ్బందికి తగిన సూచనలు చేసారు.అదే విధంగా దోమల నివారణపై నంద్యాల జిల్లాలోని అయా మండలాల్లోని చెంచు గూడేల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఏఎమ్ఓలు సత్యనారాయణ, విజయకుమార్, సభ్‌సెంటర్ అధికారి కృష్ణరెడ్డి,ప్రోగ్రాం ఆఫీసర్ బల్మూర్ పరమేశ్వర్ పాల్గోన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

పాములపాడు, మే 25, ప్రభాతవార్త: వచ్చే ఖరీఫ్ సీజన్‌కు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని నకిలీ విత్తనాలు, అనుమతులు లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలుంటాయని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పాములపాడు మండల కేంద్రంలోని శ్రీబాలాజీ అగ్రో ఏజెన్సీస్, భాగ్యలక్ష్మీ ట్రేడర్స్ షాపుల్లో సీడ్స్ విత్తనాలను పరిశీలించారు. ఐదు రకాల సీడ్స్‌ను శాంపిల్ తీసి ల్యాబ్‌కు పంపారు. అలాగే సుమంత్ ట్రేడర్స్, శ్రీవెంకటేశ్వర పర్టిలైజర్స్ షాపుల్లో ప్యారకుడ్‌డైక్లోరైడ్ ఫెస్టిసైడ్స్ పురుగుల మందులను శాంపిల్స్‌ను లా ్యబ్‌కు పంపారు. రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని స్టాక్‌ను డిస్‌ప్లేలో ఉంచాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో వివిధ షాపుల యజమానులు మధుసూధన్‌రావు, చంద్రశేఖర్ గౌడ్, బుడ్డన్న గౌడ్, కిరణ్‌లు పాల్గొన్నారు.

స్నేహమంటే ఇదేరా..!

కోసిగి, మే 25, ప్రభాతవార్త : కోసిగి మండల పరిధిలోని అగసనూరు గ్రామానికి చెందిన బారికి లక్ష్మన్న(36) అనే వ్యక్తి పుటు ్టకతోనే దివ్యాంగుడు.. అలాగే వికలాంగుల సంఘంకు జిల్లా అధ్యక్షుడిగా పని చేసారు.. కాగా ఈ బారికి లక్ష్మన్న 2005-06 సంవత్సరంలో కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. బారికి లక్ష్మన్న మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తన బ్యాచ్ స్నేహితులు నాగేంద్ర, గోపాల్, నరసింహ, మల్లి, తాయన్న, కృష్ణ, శ్రీను, గీతారత్న, అరుణ, రాముడులు వేదన చెంది తన బాల్య స్నేహితుడు అకాల మృతి చెందడం బాధ కరమని గ్రహించారు.. వెంటనే ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని తోటి స్నేహితులు చేయిచేయి కలిపి సుమారు రూ.50వేలు ప్రోగు చేసి తన స్నేహితుడి భార్య ఉరుకుందమ్మకు రూ.50వేల నగదును అందించి స్నేహమంటే ఇదేరా.. అని చాటుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్దం..

కోసిగి, మే 25, ప్రభాతవార్త : ఎస్సీల పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్దమని, పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దును ఉపసంహరించుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కోసిగి మండల కమిటీ డిమాండ్ చేసింది.. సోమవారం కోసిగి కెవిపియస్ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందించారు.. కెవిపియస్ మండల కార్యదర్శి రామకోటి హనుమంతు మాట్లాడుతూ పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తూ బాపట్ల కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే పున:పరిశీలించాలని రద్దు చేసిన ఎస్సీ సర్టిఫికెట్‌ను పునరుద్దరించాలన్నారు.. ముఖ్యంగా రాష్ట్రంలో దళిత పాస్టర్ల ్‌కు కుల ధృవీకరణ పత్రం రద్దు చేయాలంటూ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు..ఇది రాజ్యాంగ స్ఫూర్తికి సామాజిక న్యాయానికి విరుద్దమైన చర్య అని విమర్శించారు.. మతం మారినా కులం మారదని సామాజిక వాస్తవాన్ని విస్మరించి దళిత క్రైస్తవుల హక్కులను హరించేందుకు జరుగుతున్న కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు..ఇప్పటికైె ప్రభుత్వం స్పందించి పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను కొనసాగించాలని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమంలో కెవిపియస్ నాయకులు రామన్న, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో మండిగిరి పంచాయతీ

ఆదోనిటౌన్, మే 25, ప్రభాతవార్త; ఆదోని పట్టణానికి అనుసంధానమైన మండగిరి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్ కాలనీలో సమస్యలు తాండవం చేస్తుందని, పరిష్కారం కోసం ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితంలేదని బీజేపీ నాయకులు మధుసూదనశర్మ వాపోయారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఏఓ కె.వసుంధరను కలిసి పలు సమస్యలపై ఆయన విన్నవించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మధుసూదనశర్మ మాట్లాడుతూ మండగిరి పంచాయతీలో ఆవుదూడ వంక పూడిక తీయడం లేదని, తాగునీటికి బదులుగా మురికినీరు సరఫరా చేస్తున్నారన్నారు. రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీజేపీ నాయకులు నాగేష్, దుర్గాప్రసాద్, మహేష్‌నాయక్, నాగేంద్ర పాల్గొన్నారు.

గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

గోనెగండ్ల, మే 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని అగ్రహారం, గంజహళ్లి గ్రామాలలో నెల కొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ,విద్యాసాగర్,ఏఈ శ్రీనివాసులరెడ్డి అన్నారు.సోమవారం అగ్రహారం,గంజహళ్లి గ్రామాలలో పర్యటించి గ్రామాలలో నెలకొన్న నీటి సమస్యను తెలుసుకున్నారు. హంద్రీ నదిలోని బోర్లను పరిశీలించారు.గంజహళ్లి గ్రామంలోని రెండు బోర్లను మర్మత్తు చేయించారు. సోమవారం ఒక నీటి ట్యాంకర్‌తో నీటిని గ్రామానికి తరలించారు.మంగళవారం నుంచి గంజహళ్లి గ్రామానికి మూడు ట్యాంకర్లు, అగ్రహారం గ్రామానికి రెండు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ, ఏఈ తెలిపారు. గ్రామస్థులతో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరించేందుకు సలహాలను తీసుకున్నారు.

బక్రీద్‌లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

గోనెగండ్ల, మే 25, ప్రభాతవార్త : బక్రీద్ పండుగను ముస్లీంలు మత సామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని అలా కాకుండా మత ద్వేశాలను రెచ్చకొట్టేవిధంగా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గోనెగండ్ల సీఐ చంద్రబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణం నందు హిందు,ముస్లీం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ చంద్రబాబు మాట్లాడుతూ ఈనెల 28న బక్రీద్‌ను ముస్లీంలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలలో కుల, మతాలను రెచ్చగొట్టె సమాచారం పంపరాదని అలా పంపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని మతాల వారు సహకరించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల హిందు,ముస్లిం మత పెద్దలు తిరుపతయ్యానాయుడు, తిమ్మారెడ్డి, బేతాలబడేసా,నజీర్‌సాహెబ్,మహల్ రహంతుల్లా,చిన్ననేలటూరు హరికృష్ణ పాల్గొన్నారు.

బక్రీద్ పండగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

– సీఐ వేణుగోపాల్

దేవనకొండ, మే 25, ప్రభాతవార్త; బక్రీద్ పండగను ముస్లీం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని దేవనకొండ సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలోని ముస్లీం, హిందువులందరూ సోదరభావంతో మెలగాలన్నారు. బక్రీద్ పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.మతసామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో హిందూ, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.

నేడు జలహారతి కార్యక్రమానికి టీడీపీ ఇన్‌చార్జి రాక

దేవనకొండ, మే 25, ప్రభాతవార్త; మండలకేంద్రమైన దేవనకొండలోని కర్నూలు ప్రధాన రహదారి సమీపంలో కానుగ వంకలో మంగళవారం జరిగే జలహారతి కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని టీడీపీ దేవనకొండ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ సోమవారం తెలిపారు. కూటమి నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సోదరభావంతో బక్రీద్ వేడుకలను జరుపుకుందాం

హొళగుంద, మే 25, ప్రభాతవార్త; బక్రీద్ పండగను సోదరభావంతో ముస్లీం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని ముస్లీం, హిందువులందరూ సోదరభావంతో మెలగాలన్నారు. బక్రీద్ పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో హిందూ, ముస్లీం మతపెద్దలు, ఇరువర్గాల ప్రముఖులు, గ్రామ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..

హొళగుంద, మే 25, ప్రభాతవార్త; హొళగుంద మండలంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరికి సోమవారం కర్నూలులో సీఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ కెంచప్ప, మండల ప్రజలు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మండలంలో మూతబడిన ఎస్సీ హాస్టల్‌ను తిరిగి ప్రారంభించాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సీట్లు పెంచాలన్నారు. మండలంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ హాస్టల్ గత కొన్నేళ్లుగా మూతపడి ఉండడంతో ఎస్సీ, బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన వసతి లేక దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సి న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే హాస్టల్‌ను పున:ప్రారంభించాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఎంవీ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ సేవానాయక్, సీఆర్‌పీఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టం పరిదిలో విచారణ చేపట్టి న్యాయం చేస్తాం



నంద్యాల క్రైమ్, మే 25, ప్రభాతవార్త : ప్రజలు ఇచ్చిన పిర్యాదులను చట్టం పరిదిలో విచారణ చేసపట్టి న్యాయం చేస్తామని జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ అన్నారు. సోమవారము యస్‌పి బంగ్లాలో గ్రీవెన్సు కార్యక్రమము యస్‌పి నిర్వహించారు. ఈ గ్రీవెన్సుకు 122 దరఖాస్తులు అందాయాని యస్‌పి చెప్పారు. ఇచ్చిన ప్రతి పిర్యాదును చట్టం పరిదిలో విచారన జరిపి జినైన్ అయితే న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

04 page 26_04 page 26.qxd 25-05-2026 PM 10:28 Page 1

పారిశ్రామిక అభివృద్ధికి.. అత్యంత ప్రాధాన్యత

ఆదోని మే 25 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్నాడని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆదేగురిచి కృష్ణమ్మ అన్నారు. సోమవారం ఆదోని మండలం కపటి గ్రామానికి వెళ్లే మార్గంలో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఇ పార్క్ భూమి పూజ కార్యక్రమంలో ఈరోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పలు కీలక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎం ఎస్ ఎం ఇ పార్క్ ఏర్పాటు ద్వారా ఆదోని ప్రాంతంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటవడం వల్ల ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుందని, స్థానిక వ్యాపార వేత్తలకు కూడా ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. అలాగే ఈ పార్క్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు ఆదోని నియోజకవర్గానికి రావడానికి ఇది మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో ముందంజలో నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని కొనియాడారు. పరిశ్రమలు పెరిగితేనే యువతకు స్థిరమైన ఉపాధి, ప్రాంతానికి ఆర్థిక బలోపేతం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ వైర్మన్ దేవేంద్రప్ప , హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ , బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు రావు,విట్ట రమేష్ అయ్యా , మాజీ సర్పంచ్ కపటి మాధవ,మరియు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమిష్టి కృషితో.. స్వచ్ఛ నగరం

- స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అవసరం : నగరపాలక సంస్థ కమిషనర్

కర్నూలు మున్సిపల్, మే 25, ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా అత్యంత శుభ్రమైన నగరంగా కర్నూలును తీర్చిదిద్దేందుకు నగరపాలక యంత్రంగం శ్రమిస్తుందని నగర ప్రజలు తమవంతు సహకారం అందిస్తే అది సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం బి క్యాంపు, సిల్వర్ జూబ్లి కళాశాల వద్ద ఆపరేషన క్లీన్‌స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదాచారులతో కలిసి కమిషనర్ రహదారులపై స్వచ్ఛత పనులు నిర్వహించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం స్వచ్ఛత అవశ్యకతపై పాదచారులకు కమిషనర్ వివరించి చైతన్యపరిచారు. ప్రతివ్యాపారి తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఉండేలా శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధచూపాలని అదేశించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెలరోజుల పాటు ఆపరేషన్ క్వీన్ స్వీప్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా నగరంలో ఎల్లో రెడ్ పాయింట్లు చెత్త పోగులు ఉండే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పూర్తిగా శుభ్రం చేస్తామన్నారు. నగరపాలక అధికారుల నుంచి పారిశుద్ధ్య కార్మికుల వరకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2026లో కర్నూలు నగరం అగ్రస్థానంలో ర్యాంకు సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ ఎం రగు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, నగరపాలక రిటైర్డు మేనేజర్ ఎన్ చిన్నరాముడు, లలితా కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లింపు

కర్నూలు విద్య, మే 25, ప్రభాతవార్తః

జిల్లాలో గోనెగండ్ల మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల లెవెల్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో 22-03-2026న మరణించగా ప్రభుత్వ నిబంధనల మేరకు వారి చట్టబద్ద వారసురాలైన భార్య కె మంజుల జిల్లా కలెక్టర్, చైర్మన్ సమగ్ర శిక్ష కర్నూలు వారి ద్వారా మంజూరైన రూ.5,00,000ల ఎక్స్‌గ్రేషియాను చెక్కు రూపంలో సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని అదనపు పథక సమన్వయకర్త సమగ్ర శిక్ష డా.ఎన్ బి లోకరాజ తెలియజేశారు.

ట్రాక్టర్ బోల్తా..ఒకరికి గాయాలు

మహానంది, మే 25, ప్రభాతవార్తః

మహానంది మండలంలోని గాజులపల్లి సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడింది. సోమవారం బసవాపురం నుండి గాజులపల్లికి ట్రాక్టర్ వస్తుండగా అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్పంగా గాయాలు అయినట్లు పేర్కొన్నారు.

పట్టణంలో.. ఎరువుల దుకాణాల తనిఖీలు

: వ్యవసాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే చర్యలు

: ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత

ఆత్మకూరు మే 25 ప్రభాతవార్త :

సోమవారం పట్టణంలోని మధు ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆ మండల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ బోర్డును అప్డేట్ చేయ వలసిందిగా ఎరువుల దుకాణాల యాజమాన్యాలకు సూచించారు. ప్రస్తుతం రైతులకు యూరియా, 20.20.0.13 నిల్వలను ఈ పాస్ మిషన్ లో సరి చూశారు. స్టాక్ బోర్డు ధరల పట్టికను రోజువారి అప్డేట్ చేయాలని తెలియపరిచారు. సరైన ఓ ఫామ్ అనగా ధ్రువీకరణ పత్రాలు గడువు ముగిసినందున రూ 13,84,600 లక్షల రూపాయలు విలువ గల 91 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు . ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయించరాదు అని తెలిపారు .అనుమతి పత్రాలు లేకుండా ఎరువులను విక్రయించరాదని తెలిపారు .ముఖ్యంగా బిల్ బుక్ లో బిల్లు వేసిన రైతుల పేర్లను మాత్రమే ఈపాస్ మిషన్లో నమోదు చేయాలని తెలిపారు.

చౌడప్ప మృతికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాళి

బనగానపల్లె, మే 25 ప్రభాతవార్త:

అవుకు పట్టణంలోని కోటవీధికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త తూలపల్లె చౌడయ్య తండ్రి తూలపల్లె చౌడప్ప (84) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ సర్వేలో.. బీఎల్ఓ పాత్ర కీలకం

- జగనన్న సీఎం కావాలంటే బీఎల్ఓలతో పాటు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడాలి

- బీఎల్ఓల సమావేశంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం, మే 25, ప్రభాతవార్త:

2029 ఎన్నికల్లో జగనన్న సీఎం కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎస్ఐఆర్ సర్వేలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషించి బీఎల్ఓల సమన్వయంతో నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ప్రతి యువత ఇందులో ప్రధాన భూమిక పోషించి ఏ ఒక్క ఓటు తొలగిపోకుండా చూసుకునే బాధ్యత మనందరిదని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాంపురం శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో కర్నూలు పార్లమెంట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి

పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బీఎల్ఓల సమావేశానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడుతూ జూలై 14 వరకు పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించే క్రమంలో మన పార్టీ తరపున నియమించబడ్డ బీఎల్ఏల, నాయులు, కార్యకర్తలు ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో చూసుకోవాలని, సెప్టెంబర్ నెలలో తుది జాబితా వెలువడిన తర్వాత మళ్లీ పేరు నమోదు చేసుకునే అవకాశం ఉందదని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేలకొరిగిన.. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కొత్తపల్లి, మే 25, ప్రభాతవార్తః

గడిచిన వారంలో ఈదురుగాలులకు మండలంలోని ఎదురుపాడు గ్రామ పొలిమేరలోని చెరువు సమీపంలోని ఓ రైతు పొలంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సహా విద్యుత్ స్థంబాలు విరిగిపడ్డాయి. ఈసమస్య తలెత్తి వారంరోజులు గడుస్తున్నా విద్యుత్ అధికారులు స్పందించలేదని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థంబాలు విరిగిపడడం వల్ల విద్యుత్ తీగలు భూమికి దగ్గరగా ఉన్నాయని అటువైపు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు మేల్కోనకపోతే రైతుల ప్రాణాలతో చేలగాటం అడినవారవుతారని అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేస్థానంలో కొత్తస్థంబాలను అమర్చకపోతే రైతులు గాని, గొర్రెల కాపరులు, మూగజీవాలు, పశువులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని తెలుపుతున్నారు. అధికారులు త్వరగా స్పందించి విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

అభివృద్ధికే.. పెద్దపీట ..!

: మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రం సుభిక్షం..

: బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు

ఆదోని,మే 25, ప్రభాతవార్త ప్రతినిధి ;

విజయవాడ లోని ఉండవల్లి నివాసం లో సోమవారం ఏపీ విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని మర్యాద పూర్వకంగా కలసిన ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు. రాష్ట్రంలో అభివృద్ధికి పెద్దపీట వేసిన ఘనత గౌ శ్రీ నారా లోకేష్ కే సొంతం అన్నారు .ఈసందర్భంగా మంత్రి నివాసంలో శాలువతో సత్కరించామన్నారు. ఈ సందర్భంగా బెస్త రామాంజనేయులు నారాలోకేష్ పై పత్రిక ప్రకటన ద్వారా చెబుతూ రాష్ట్రానికి కోట్లాది పెట్టుబడులు పెడుతూ లక్షలాది యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రూపు రేఖలు మారుస్తున్నారన్నారు. ఇంతటి ఉద్యోగ విప్లవానికి కృషి చేసిన గౌ శ్రీ నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలకు (ఆదోని ఎమ్మిగనూరు పత్తికొండ మంత్రాలయం ఆలూరు) లో తాగు సాగు నీటి సమస్యలు తొలిగిపోయేలా నీటి ప్రాజెక్టులు త్వరతగిన పూర్తి చేస్తూ వలసలు నివారించాలని సూచించామన్నారు.నూతన పరిశ్రమల

ఏర్పాటు తోనే ఈ ప్రాంతం కరువు వలసలకు దూరం అవుతాయి అని తెలిపారు.ఇందుకు లోకేష్ సైతం సానుకూలంగా స్పందించారన్నారు .

ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచాలి: మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

ఎమ్మిగనూరు టౌన్,మే 25,ప్రభాతవార్త :

ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ - ఒక రాష్ట్రం, ఒక పరిశుభ్రత లక్ష్యం" కార్యక్రమాన్ని వివర్స్ కాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం వీధులను స్వీపింగ్ చేసి, కాలువల పూడికలను తొలగించి ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. సేకరించిన చెత్తను మున్సిపల్ వాహనాల ద్వారా తరలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛమైన ఎమ్మిగనూరు, ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని, తడి-పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. వివర్స్ కాలనీ రహదారి ఇరువైపులా ఉన్న దుకాణదారులతో అధికారులు మాట్లాడి, ప్రతి దుకాణం నుంచి వచ్చే చెత్తను తడి-పొడిగా వేరు చేసి ఇవ్వాలని సూచించారు. అలాగే సింగిల్ యూజ్

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి, ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం తొలి వారంలో భాగంగా ప్రధాన రహదారులు, జంక్షన్లు, రోడ్డు పక్క ప్రాంతాలు, పబ్లిక్ ప్రదేశాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈలు నీరజ, రాజు నాయక్, ఏఈ శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సీఎంఓ జయవర్ధన్, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, పొదుపు సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వేగవంతంగా.. పరిష్కరించండి

: ఆదోని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వసుంధర

ఆదోని మే 25 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదోని డివిజన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వసుంధర అన్నారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర

సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులకు ఎండార్స్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోందని, ఈ వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నూతన షాది ఖానా పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, మే 25 ప్రభాతవార్త:

పట్టణంలోని మైనార్టీ సోదరుల కోసం నూతనంగా నిర్మిస్తున్న షాది ఖానా నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ఇప్పటికే షాది ఖానా నిర్మాణ పనులు పూర్తయి తుది మెరుగులు దిద్దుకుంటున్న నేపథ్యంలో, పనుల నాణ్యత, కల్పిస్తున్న సౌకర్యాలపై మంత్రి పలు సూచనలు, సలహాలు చేశారు. నిర్మాణ పనులు నాణ్యంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనార్టీ సోదరుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులతో షాది ఖానాను సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. అతి త్వరలో ఈ షాది ఖానాను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం

- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, మే 25, ప్రభాతవార్తః

సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం లాంటిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తు అవదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సిఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.38,16,958ల విలువైన చెక్కులను పలువురి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించడం హర్షణీయమన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలువచ్చినా ప్రభుత్వం తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అర్హులైన ప్రతిఒక్కరికి ఈ సహాయం అందేలా కృషిచేస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలు సిఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో శిరివెళ్ల మండలం టీడీపీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, బాధితకుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

: నాగరాజు యాదవ్

కర్నూలు హాస్పిటల్ మే 26 ప్రభాతవార్త :

కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వి మోహన్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో అనత్య ఆరోపణలు చేశారని, చేసిన తప్పులను ఎదుటివారిపై నెట్టడం వైసీపీ నైజమని టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్ విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు పట్ల టిడిపికి గౌరవం ఉందని, కానీ అమిత్ షా పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలనే తప్పుబట్టామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబు నాయుడు పై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు పేరుతో అక్రమ అరెస్టులు చేశారని, అచ్చెన్నాయుడు, పట్టాభి తదితర టిడిపి నేతలను వేధించారని గుర్తుచేశారు. దళితులపై కేసులు పెట్టడం, డాక్టర్ సుధాకర్ ఘటన వంటి విషయాలను కూడా ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, పీజీ భరత్ సహకారంతో కర్నూలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు అనవసర విమర్శలు మానుకుని ప్రజా ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని నాగరాజు యాదవ్ సూచించారు.

నేడు విద్యుత్ కు అంతరాయం

బనగానపల్లె, మే 25 ప్రభాతవార్త:

బనగానపల్లె-పలుకూరు 33 కేవీ విద్యుత్ లైన్లో మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం 26052026ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ మద్దిలేటి తెలిపారు. 33కేవీ ఎనకండ్ల మరియు పలుకూరు సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం వర్తిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీశైల మల్లన్నకు వైభవంగా వెండి రథోత్సవం

శ్రీశైలంప్రాజెక్టు,మే25,ప్రభాతవార్త :

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబా,మల్లికార్జునస్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గొన్నారు.